"నీ మనస్సే అంతో అనలది ఎప్పుడు బావుందో చెప్పు వింటాను!''

హఠాత్తుగా ముకుందరావు "నా పెళ్ళానికి విడాకులు ఇవ్వాలని ఉంది'' అన్నాడు.

ఆశ్చర్యంతో ఆనందరావు నోరంతా తెరచాడు?

"ఆమె చేసిన మహా నేరమేమిటో?''

"నా నోట మళ్లీ వినాలని ఉందా?''

"అదంతా అనుమానం ముకుందం! చీకట్లో వెళుతూన్నప్పుడు తాటినైనా పాముగా భ్రమించి అదిరిపడతాం. అది నిజంగా పాముకాదు. కేవలం మనస్సుచేసే ఇంద్రజాలం. అంతే! నీ మనస్సు విన్నో చవకనుచేసి ఆడిస్తోంది. ఆ దౌర్బల్యంతోనే నిన్ను నమ్ముకున్న కల్యాణికి అపకారం చేయాలని సిద్ధం అవుతున్నావు''

"నీ పంచతంత్రం, హితోపదేశం భద్రంగా దాచు! ఉత్తరోత్తరా ఉపయోగించవచ్చు!''

"మరి కొత్త తంత్రం చెప్పనా!'' అంటూ ఆనందరావు గలగల నవ్వాడు. అసలు నీ పెండ్లి ఎలా అయిందోయ్? పూలహారాలు మార్చుకోడంతో అయితే, అవి వాడగానే మనస్సులూ మారవచ్చు! పవిత్రమైన అగ్నిహోత్రం....''

"అదీ చల్లారి ఎన్నో ఏళ్లయింది'' అంటూ కోపంగా ముకుందరావు కారును హఠాత్తుగా ఆపి బయటకు వచ్చాడు.

"పద! ఆ చల్లటి ఇసుకలో కూర్చుంటే నీ మనస్సూ చల్లపడుతుంది'' అంటూ ఆనందరావు అడుగులువేస్తూ "ఇంతకూ ఏమంటావ్?''

"విడాకులు!'' ముకుందరావు కోపంతో పిడికిళ్లు బిగించాడు.

"ఊఁ పద! ఇచ్చేదువుగాని! దీని కెందు కింత రాద్ధాంతం! అయినా విడాకులతో నీకు శాంతి లభిస్తుందా? వేరు పడినంతమాత్రాన సమాజం ఆమెను చూపి, 'అదో ఆమె ముకుందరావు మాజీ భార్య!' అంటూ వేలెత్తి చూపినప్పుడు నీవు వినవూ, అదీ విన్నప్పుడు అయినా ఎక్కడో అంతరాంతరాల్లో బాధ కలిగించదూ? ముందు ఈ బాధోపశమనం గురించి ఆలోచించు. ప్రత్యేకంగా విడాకులవల్ల నీవు పొందబోయే నవనిధులూ, అమర భోగాలూ విడిగా చెప్పు వింటాను.''

"విడాకుల తరువాత- అదంతా ఆలోచిస్తాను.''

"కొత్త సమస్యలు కొని తెచ్చుకోడమవుతోంది. మరి నీవు పొందబోయే సుఖాలు భోగట్టా కూడా నీకు ఖచ్చితంగా తెలీనప్పుడు ఎందుకా దారి? కల్యాణి నీ ఆనందాలకూ, విలాసాలకూ ఎప్పుడూ అడ్డురాలేదు. నీ ఇంట్లో గోడకు తగిలించిన ఏదో బొమ్మ నీ కెంతటి బాధనీయమైనదో, విలువైనదైనదో అంతే కల్యాణికి నీ జీవితంలో విలువ!'' అంటూ ఆనందరావు భారంగా నిట్టూర్చాడు.

"మానసికంగా తేలిక పడతాను'' అంటూ ముకుందరావు కండ్లు మూసుకున్నాడు.

"ఒక్కనాటికీ కాదు. అదంతా నీ భ్రమ.''

"ఎటేనా వెళ్లాలని ఉంది. ఎవ్వరూ గుర్తించని చోటికి బహుశా!''

"ఇదో కొత్త కోరిక!''అంటూ ఆనందం గంభీరంగానూ మ్లానంగానూ నవ్వాడు. స్థిరంలేని నీ మనస్సు నిన్ను అతి చిక్కుల్లో పెడుతోంది ముకుందం! కొంచెం మనస్సును సంభాళించుకో! కళ్లాలు మరీ వదులుగా విడచి పెట్టకు! అది ప్రమాదానికి దారి తీస్తుంది.''

మరి వాళ్లిద్దరూ గంభీరంగా మాటామంతీ మరచిపోయి రెండు బండరాళ్లవలె కూర్చుండిపోయారు. సాయం సమీరాలు, నదీ జలాలమీదుగా చల్ల చల్లగా మృదువు మృదువుగా స్పృశిస్తున్నాయి. దూరాన రంగనాథాలయం గాలి గోపురమ్మీద వెలిగించిన కార్తీక దీపం మినుకు మినుకుమంటుంది.

హఠాత్తుగా ముకుందరావు లేచి, "హృదయంలో ఏదో వెలితి, ఎందుకో తపన! తాళ లేకుండా ఉన్నాను!'' అన్నాడు.

ఆనందరావు మ్లానంగా నవ్వాడు.

* * *

ఆనందరావు ఇంకా సరిగ్గా నిద్ర లేవలేదు. తలుపులు దబదబ బాదుతున్న చప్పుళ్లకు లేవకుండా ఉండక తప్పలేదు. విసుగ్గా లేచివచ్చేసరికి ఎదురుగుండా చంద్రయ్య కనిపించాడు.

"ఏం? తెల్లవారిందా?''

"ఏం చెయ్యమంటారయ్యా? రాత్రి ఆనంగా వచ్చాను? దొరవారి దర్శనం ఇప్పుడయింది. అదీ నిద్రపోతూనే కండ్లన్నా తెరవకుండానే పోయి ఆనందానికి చెప్పుకో!'' ఇదీ హుకుం! ఈ కొలువు ముందుకు వచ్చేది కాదయ్యా! ప్రాణం విసిగిపోతోంది. ఇదంతా నా ఇంటి కోసం? రేవు సంచులకొద్దీ ధాన్యం గోతాముల్లో దాచుకునేది నేనే!''

"ఇంతకూ అసలు సంగతి?'' నిద్ర బాగా తేలిపోయిన తరువాత ఆనందం ప్రశ్న.

"ఇంకా ఏం సంగతయ్యా! ఇప్పటి వరకూ మడిలోకి నారు రాకపోతే—ఎప్పుడు ఏతలు కావాలి? ఎప్పుడి పంట పండాలి?''

"దానికి నన్నేం చేయమంటావ్?'' కోపంగానే అడిగాడు ఆనందరావు.

"డబ్బయ్యా! నారేతలకూ, కూలీలకూ డబ్బు కావాలా? పైసలు చేతిలో వెయ్యకుండా వ్యవసాయం చెయ్యమంటే నేనక్కడ ఎట్లా చస్తాననుకున్నారయ్యా?''

"ఓరె తలమనిషీ! తల వనిమాది ఉంది నీ వ్యవహారం. వయస్సు వచ్చింది. తలా, మీసం పండిపోయింది చంద్రయ్యా. ఏం లాభం!'' అంటూ ఆనందరావు సిగరెట్ అంటించి విలాసంగా గాల్లోకి పొగ వదలి, తదేకంగా సుడులు చూడసాగాడు.

"అంటే?'' ఆతడి నేత్రాలు కోపంతో జేవురించుకున్నాయి.

"చేతికింద అంత పొలం పెట్టుకున్నీ వ్యవహారం అంతా అజమాయిషీ చేస్తూ డబ్బు పుట్టించలేకపోయావ్! పని జరుపుకుని ఇల్లా చేసానంటే ముకుందరావు కాదంటాడా? ఎంత అమాయకుడివి చంద్రయ్యా! చేతిలో డబ్బు లేకనే కదా వచ్చింది?''

"మొన్ననేగా ధాన్యం అమ్మింది. అంత డబ్బు ...''

"ఎందోలే పెద్దవాళ్ల వ్యవహారం—నీకూ బాగా అకలవుతూందికదూ! పోయి ఏదేనా తిని ఆనకరా చూస్తాం!'' అంటూ ఆనందరావు ఓ ఐదు రూపాయల కాగితం అందించాడు.

చంద్రయ్య తృప్తిగా వెళ్లిపోయాడు.

చంద్రయ్య అటు వెళ్లాడో లేదో ఇటు ముకుందరావు తయారైనాడు.

"ఏం పొద్దున్నే వచ్చావ్?''

"యమదర్శనం అయింది.''

"మరి నా దగ్గరకు వచ్చావేం?''

"ఇద్దరం కలిసి దర్శనం చేసుకుందామని'' అంటూ నవ్వాడు ముకుందరావు.

"వెయ్యి రూపాయలైనా ఇవ్వాలి. ఎక్కడ దోచుకు రమ్మంటావ్''

"ఏ బాంకివయినా డూప్లికేట్ తాళాలు దొరికితే బావుండు కదూ ఆనందం?''అంటూ ముకుందరావు తృప్తిగా నవ్వి, "నా పెళ్లాం దగ్గర ఉందికానీ అడగలేను.'' అన్నాడు.

"ముఖం చెల్లదమ. నీకూ నాకూ ఇచ్చేందుకు ఎవ్వరా రాసులు పోసుక కూర్చుంది.''

"మురహరి!''

"కావలికి పోవాలి కదూ?''

"పోదాం! ఓ గంట ప్రయాణం! మరి

ఇప్పుడె పోదామా?"

"లేడికి లేచిందే అదను" అంటూ ఆనందం సన్నగా నవ్వాడు.

"మనకూమ."

ఇద్దరూ వచ్చి, కార్లో కూర్చున్నారు. "కావలికి పోనియ్!" అంటూ ముకుందరావు హెచ్చరించాడు.

"కావలికా? పెట్రోల్..." అంటూ డ్రైవర్ సన్నగా గొణిగాడు.

"టాంకునిండా పోసుకరా! ఇక్కడ ఉంటాం. దిగవోయ్!"

డ్రైవర్ చేతులు నలుపుకుంటూ "పాత బాకీ ఇవ్వందే మళ్లీ రావద్దన్నారయ్యా బంకువాళ్లు" అన్నాడు.

"హారి భగవంతుడా! లేస్తే సమస్యలు! అన్నీ పాడు డబ్బు గురించినవే! సరి సరి! నేనూ వస్తాను" అంటూ ముకుందరావు ఆనందంవేపుకు తిరిగి ఓక్షణం ఆలోచించాడు. "కావలికల్లోపోయి ఎంత డబ్బు అడిగితే గౌరవంగా ఉంటుంది? అధమం ఐదారు వేలన్నా అడగాలా? అక్కర్లేదా?"

"ఉండదూ మరి పాపం! ఇచ్చేవాడుంటే ఐదువేలేం లెక్క? ఏకంగా ఐదు లక్షలే తీసుకురామూ? ఏమైనా బరువయ్యే వస్తావా ఏం?"

"అందుకని ఓ ఐదువేలు అడుగుదాం. సరేనా? జయగోపాలుకు రెండో, మూడో ఇవొచ్చు. పెట్రోలు బంకువాళ్లకు ఐదా రొందలు పారెయ్యొచ్చు!"

"నీ ఊహాలోకం దివ్యంగా ఉన్నాయి! ఇంతకూ వాళ్లు ఇవ్వొద్దా?"

# కల్యాణి

"అది పీచాకచక్యం! కృష్ణసారథ్యం చెయ్!"

"కృష్ణ సారథ్యం! సంధి పొసగలేదు. యుద్ధం తప్పలేదు."

"కృష్ణుడికి యుద్ధమంటే, మనకు డబ్బున్నట్లు బలే ఇష్టంలే! అందుకనే ఆయన ఏకంగా యుద్ధానికే మాట్లాడి వచ్చాడు." అంటూ ముకుందరావు తృప్తిగానవ్వాడు. ఇంతలో కారు పెట్రోలు బంకు దగ్గరకు వచ్చింది. బంకు మేనేజరు వాళ్లకు వినిపించనంత మెల్లగా డ్రైవరుతో "అడిగావా?" అంటూ హెచ్చరించాడు.

"ఆ ఖిల్‌గా పోయ్!" అంటూ డ్రైవర్ నవ్వాడు.

మేనేజరు, డబ్బు వస్తుందన్న ఉల్లాసంతో క్షణంలో కారుటాంకు నింపాడు.

"సాయంకాలం డబ్బు పంపుతా!" అంటూ ముకుందరావు కిటికీలోంచి తల నిక్కించి అన్నాడు.

అతడు మాట ముగించీ ముగించక ముందే, అమ్ములోంచి విడవడ్డబాణం మల్లేకారు దూసుక పోయింది. నోరంతా తెరచిన బంకు మేనేజరు నోట్లోకి కారు మిగిల్చి పోయిన దుమ్ము యింత పోగా 'థూత్!' అని అనకండా ఉండలేకపోయాడు.

తలమనిషి చంద్రయ్య మస్తుగా తిని, గ్రుడుగాలేచ్చి, పక్కనే ఉన్న పొగాకు దుకాణంలో ఓ కాడపొగాకు కొనుక్కుని అక్కడే చతికిలపడి, చుట్టలు చుట్టుకో సాగాడు.

ఆకలి తీరిన తరువాత, అతని మనస్సులో ఆకలి బయలుదేరింది. ఆదాయం, ఖర్చూ తులామానం అంతెకురాని యజమాని కొలువు పనివాళ్లకు, ముఖ్యంగా తినగలిగిన వాళ్లకు లాభదాయకం. చూడబోతే తనయజమాని మాంచి ఖర్చుగాడుగా అవుపడుతున్నాడు. అక్కరా నక్కరల్లో సులభంగా చిక్కేవాడులా ఉన్నాడు, వేటకు ముందు, ఉచ్చులు చూసుకుంటూ పడబోయే వేటగురించిన కలవరింతలతో తేలిపోయే వేటగాని మల్లే చంద్రయ్య సంబరాలు పోసాగాడు. అతడిలో ఉత్సాహం చెలమలా మనస్సులో ఊరసాగింది.

ఇంటికి వచ్చేసరికి ముకుందరావు భార్య కల్యాణి అవుపడింది అతడికి "రెండ్రోజులుగా, ఏం సంగతి ఇక్కడ ఉన్నావ్?" అంటూ ఆమె అడిగింది.

"ఏం చెప్పమంటారమ్మా? అక్కడ నారేతలకు అదను మించి పోతోంది. ఇక్కడ బాబుగారు డబ్బు ఇవ్వక రేపు మాపు అంటూాండే! ఇట్లా అయితే............"

"మొన్న ఎన్ని పుట్లు అమ్మింది?"

"నలభై పుట్లు! ధరా మా మంచిగానె పడిందమ్మా! అందరికన్నా ఓ పాతిక ఎక్కువే వచ్చాయ్."

"అంతడబ్బు ఏమయి పోయిందో? జయగోపాల్ కంపెనీకే సరిపోయి ఉంటుంది." అంటూ ఆమె పైకి అనలేదు.


ఆమె ముఖంలోని తీవ్రమైన విషాదభావాలు, వృద్ధుడూ, అనుభవజ్ఞుడూ అయిన చంద్రయ్య మనస్సుకు అందకుండా ఉండలేదు.

"ఇంతకూ ఏమన్నారు?"

"ఆనందం దగ్గరకు పొమ్మనిరి. పోతే, ఆయనా బాబుగారూ కలిసి ఎక్కడికో పోయి ఇంకా వచ్చినట్లు లేదు."

ఈ కాస్త డబ్బుతో టాంకు నిండా పెట్రోలు పోసుకుని అప్పు ఇచ్చేవాడికోసం ఇద్దరూ వేట ప్రారంభించారని ఆమె గ్రహించుకోగలిగింది.

"పూరికి వెళ్లేముందు పోమాటు కనపడిపో!" అంటూ ఆమె లోపలకు అడుగులు వేసింది. అంత డబ్బు వచ్చి నాలుగు నాళ్లయినా కాలేదు. వాటికి రెక్కలు వచ్చాయి. ఈవిధంగా డబ్బు ఖర్చుచేస్తే కొండలయినా కరగిపోకపోవు. భగవంతుడ్ని



ఆయనకు ఖర్చు చేయడమన్న ధ్యాస మినహా మరేమీ ఇచ్చినట్లు లేదు. లేవు...? ఆ ఎవ రున్నారు తినేందుకు? పోనీ ఈ నిధి తొందరగా తరిగిపోతే ఎంత బావుండు? అప్పుడు కండ్లు తెరిపిళ్ళు పడగలవు.

కల్యాణి ఎదురుగా కనిపిస్తున్న శివ పార్వతుల శిల్పమూర్తికి మనసార నమస్కరించింది. "హే! భగవాన్! ఇంత ధనం ఎందుకిచ్చావు? ఈ ధనరాసుల వెనకా ఎందుకింత విషాద గాధను గుప్తం చేశావు? నీవిచ్చిన ఈ ఐశ్వర్యం చప్పున నీవే తీసుకో తండ్రీ! దరిద్రులుగా చెయ్ దయామయా! ఈ ఐశ్వర్యం, విషాదగాథలూ, విలాపాలూ అన్నీ నీలో ఐక్యం చేసుకో!" అంటూ ఆమె కండ్లు మూసుకుంది. కనుకులల్లోంచి రెండు వెచ్చటి బిందువులు చెక్కిళ్ళమీదుగా జాలువారసాగినవి. ఆమె ప్రార్థనలు ఆ పాషాణ దైవం విన్నాడో లేదో మరి!

కల్యాణి వెనక్కు తిరిగింది. తండ్రి కనిపించాడు.

"పళ్ళు బాగా లేదా?" అంటూ గోవిందయ్య ప్రశ్నించాడు.

కన్నుల్లో తిరిగిన నీరూ, మనస్సులో కెలుకుతున్న వూహాలనూ అంత తొందరగా దాచుకోలేకపోయింది కల్యాణి.

"ఏమయిందమ్మా?" కన్న కడుపు కాతర కంఠం బొంగురుపోయింది

"అబ్బే! ఇంకా ఏం కాలేదు, నాన్నా!"

"అవునమ్మా! ఇంకా ఇంతకన్నా ఏమవ్వుంది? ఏముంది అసలు అయ్యేందుకు? ఆ తండ్రి హో కసాయివాడమ్మా! నిన్నో .."

"నాన్నా! ఇప్పుడేమయిందని?"

"ఏంకాలేదు కల్యాణీ! కిందకువచ్చి కొంచెం చూడు! చూసి నిబ్బరంగా ఏం కాలేదని చెప్పు. విని సంతోషపడతాను."

"ఏం జరుగుతోందేం నాన్నా?" అంటూ కల్యాణి పరుగెత్తింది. హాల్లో అపరిచిత వ్యక్తులు కనిపించారు. విదేశీ సాంప్రదాయాలకు ప్రతిమలాంటి హో స్త్రీమూర్తి వాళ్ళలో కనిపించింది.

వీళ్ళంతా ఆయనగారి పరమాత్మీయులు కాబోలు! ఆమె అనుకుంది

గోవిందయ్య హాల్లోకివచ్చి, "బయటకు వెళ్ళిన ఆయన రావడం ఎంతసేపవుతుందో! మీకు కాఫీలాంటిది పంపమంటారా?" అంటూ వాళ్ళను అడిగాడు.

"ఎందుకూ మీకు శ్రమ? అక్కర్లేదు! థాంక్సు"

నవ్వుల వినవక్కర పైకిలేస్తూ, "ఎందుకీ పడిగాపులు? మళ్ళీ రాకూడదా బాస్!" అంది.

"అల్లాగే శకుం! మద్రాసునుండి శకుంతల వచ్చిందని చెప్పండి."

"మదరాసు, పాండీబజారా?" ఆయన ముఖంలో హాస్యం దన్నుగా తొణికిసలాడసాగింది.

శకుంతల, అలవోకగా చురచుర చూసి, గబగబా అడుగులు వేసింది.

కల్యాణి అక్కడకువచ్చి, తండ్రి ముఖంలకి విశ్వలంగా చూడసాగింది.

"పాండీబజారు ఆడమనుషులు! వ్యాళ్ళు వాళ్ళ డబ్బుతో విర్రవీగి పోదామనుకున్నవాళ్ళు! వీళ్ళ ముకుందాన్ని ఎక్కడకు తీసుకుపోతారో?" అంటూ గోవిందయ్య నిట్టూర్చాడు.

"నువ్వేం కష్టపడకు! అదే పోయి నాన్నా"

గర్వార్థకంగా చూస్తూ ముఖంలోకి చూశాడు ఆతడు.

"ప్రతిదానికి స్వర్గంలోనా, ఏదో విశ్రాంతి స్థానం చిక్కించుకోడం మంచిది నాన్నా"

ఇంటిలో ముకుందరావు కారు బయట ఆగింది. ముకుందరావు ఈలవేస్తూ, హుషారుగా లోపలికివచ్చి, తండ్రి కూతుళ్ళను హో నిశితమైన చూపుతో సత్కరించి తన గదిలోకి పోయాడు.

"బుద్ధి ఎరిగి ఎవరైనా అన్యాయంచేయరు మరి కొడుకు ఎందుకిలా గిలగిల్లాడిస్తున్నాడో" అమాయ్యంగా అంటు కూతురా!"

"ఇప్పటిది కాకపోవచ్చు!"

"పురాకృతం అంటావా అమ్మా! మరి విముక్తి?"

"వెదుక్కోవాలి నాన్నా! విముక్తికోసం కలవరించి...." ముకుందరావు అడుగుల చప్పుడు విని ఆమె ఆగిపోయింది.

"ఏదో వేదాంత చర్చ సాగుతోందే?" అంటూ ముకుందరావు నవ్వాడు.

"అబ్బే! లేదు బాబూ! ఎవరో పట్నం నుండి శకుంతలట! వచ్చింది! అంతే!"

"ఓ శకుంతల! ఆమె పెద్ద స్టార్! ఇంతకూ మీరు పలకరించారా? లేదా?"

"పలకరించకపోతే ఈ భోగట్టా ఎల్లా తెలుస్తుంది నాయనా?"

"వెల్! మీ జీవితంలో చేసిన మంచి పని ఇదొక్కటే!" అంటూ అతడు అడుగులు సాగించాడు.

"ఇంకొకటి! నా కూతురిని నీకు కట్టబెట్టటం" అంటూ కూతురు బాధపడుతుందని పైకి అనలేదు.

* * *


"రావూజీ! మీరెప్పుడయినా బృందావన్ గార్డెన్స్‌లో ఏకాంతంగా విహరించడం జరిగిందా?"

"ఓ"

"అప్పుడేమనిపించింది?" తృప్తిగా అతడి ముఖంలోకిచూస్తూ శకుంతల ప్రశ్నించింది.

"భాషకు అందని భావాలు! ఇతర్లతో చెప్పుకోరాని ఆవేశాలు, అనుభూతులు"


"అయితే మీరు అతి స్వార్థపరులన్నమాట!" అంటూ ఆమె గలగల నవ్వింది.



మీరెన్నో రకాలు
రుచి చూసి ఉంటారు
ఇవి వాటన్నిటికన్నా
మిన్న


బాలాజీ

అసలైన ఆంధ్రుల తయారీ
తయారుచేయువారు
శ్రీ బాలాజీ ఇండస్ట్రీస్
ప్రకాశం రోడ్డు, విజయవాడ-2
న్యూ ఢిల్లీ . సికింద్రాబాద్ మద్రాసు
ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ లో
నెం 1153 & 1154 స్టాల్స్
సందర్శించండి
JLAS 61-6


జపాన్ పాకెట్ రేడియో

జపానుకు క్రొత్తగా వచ్చిన జేబు రేడియో సిగరెట్ పెట్టెలాగ పనిచేయుచున్నది. అన్ని ప్రసారాలు, లౌడ్ స్పీకర్లు గ్యారంటీ, జపాను తయారీ.



ఇష్టం ప్రకారం ఎక్కడైన సంగీతం, వార్తలు వినగలిగిన విధంగా ప్రపంచమందలి వివిధ స్టేషను స్థానికంగా వినబడునట్లు గ్యారంటీ. వినటానికి పీద్దలంగ పని చేయును. టార్చి సెల్సుతో పనిచేయును అమర్చి నది, అందమైనది తేలికైనది చిన్నదైనది 3 సం॥గ్యారంటీ నెం TP-88 ధర రు 35/- వి.పి.పి. ఛార్జీలు రు. 4/- రేడియో సెన్సు రు. 5/-

SULEKHA TRADERS (WAPM-80)
POST NO 13 ALIGARH


# కల్యాణి

"హేయ్! ముకుందరావ్! ఈ డొంక తిరుగుడు లేకుండా, అక్షరాలా చెప్పాలంటే ఏమంటే, లొకేషన్ పేరుతో అలా పది వూళ్ళు సరదాగా తిరిగి రావాలని బయలు దేరాం! నీ కోసమే ఈ వూళ్ళో ఆగాము. నీవూ మాతో వచ్చి...." అంటూ మాట లు దొరక్క ప్రక్కనే ఉన్న నన్నటాయన వేపు చూశాడు అరుణ్.

"ఆనందామృతంలో మీ వాటా పుచ్చుకోమని అభ్యర్థన" అంటూ అతడు పూర్తి చేశాడు.

"మాటలు ఇలా మరచిపోయినప్పుడు, నేర్పుతాడనే కవిగారిని వెంటబెట్టుక వచ్చింది. కదూ?" అంటూ శకుంతల చప్పట్లు చరచి నవ్వసాగింది.

ముకుందరావుకు ఆమె నవ్వులో మల్లెలూ గులాబీలు వికసించాయి.

"అయితే ఎప్పుడు మీ ప్రయాణం?"

"ఎప్పుడూ అంటూ అడగడం ఎందు కోసం, ఏమయినా? పద! ఇప్పుడే పోదాం!" ముకుందరావు క్షణం ఆలోచించాడు. సి. శాస్త్రి మీద హో నాలుగు వాక్యాలు బరికి "ఇది ఆనందానికి ఇచ్చి, సూట్‌కేస్ తీసుకురా!" అంటూ డ్రైవరుకు అందించి, "వాడిని రానీయండి! వెళతాం!" అన్నాడు.

"అయితే ఎన్ని రోజుల ప్రోగ్రామ్?" అంటూ ముకుందరావు శకుంతలవేపు తిరిగాడు.

"ఎప్పుడు విసుగొస్తే అప్పుడు తిరిగి రావడం! అయినా మీకు విసుగు వేయకుండా మేమంతా ఉన్నాంగా!" అంటూ శకుంతల శారీ పొటప్పు సమీకరించి సర్దుకుంది.

"మా కాగా ఒకటో రకం ఉపాసకుడు లెండి! ఉపాసనకు భంగం లేకపోతే ఎక్కడున్నా ఉమర్ ఖయ్యాం కీర్తిని స్మరిస్తూ, కాలం గడపగలడు" అని అరుణ్ బిగ్గరగానవ్వాడు! అంతా నవ్వుగా అందరూ కలుసుకున్నారు.

ఇంతలో ముకుందరావు డ్రైవర్ సూట్ కేసుతో రావడం చూసి అరుణ్ స్టైకిలేస్తూ, "అన్నా! పదండి! నీవు ముకుందరావు గారూ! మేము కవి మాట్లాడుకోవాలి!" అన్నాడు.

శకుంతల గోముగా, "కార్లో కూడా కథ గురించి తర్కించాలేం?" అంది.

"అబ్బో! జోరుగా కారు పోతూంటే భావాలూ అదే స్పీడులో దూకుతాయి కదూ కవిజీ!"

"అంతే! అంతే! మా ఇద్దరూమాత్రం తర్క వితర్కాలకు పోకుండా సాగివత్తురు గాక!" అన్నాడు కవి కార్లో కాలుపెడుతూ.

శకుంతల దూకుడుగా కార్లో వచ్చి ఇదిగోమించు ముకుందరావు పక్కొకూర్చుంది. ఆ హఠాత్సంఘటనకు ముకుందరావు ఏ క్షణంసేపు బిత్తరపోయి క్రమంగా సర్దుకున్నాడు.

"మీరు ఎన్ని రోజులుంటారు?"

"మీ రెన్ని రోజులుండమంటే అన్ని రోజులు!" అని నవ్వింది శకుంతల.

"అక్కడ మీకు....."

"ఇప్పుడేమీ చేతిలో పిక్చర్సు లేవు. ఉండేవన్నీ మొదలు కానివి మొదలయినా నేను ఇంకా వాళ్ళకు కాల్‌షీట్లు ఇవ్వలేదు. మరి మీకుమాత్రం నేను తొందరగా పోవా అని ఉంటే....."

"అబ్బే! మధ్య నాకేం?" అంటూ ముకుందరావు, "ఇప్పుడు అరుణ్ ఏకథ తీసుకోవాలనుకుంటున్నాడు?" అడిగాడు

"ఏదో సోషల్! అంతా అవుట్‌డోర్ లోనే తీస్తాట్ట. డాక్యుమెంటరీలాగ!"

"బహుశా మీరు హీరోయిన్..."

"ఇంకా ఏమీ చెప్పందే! నా అభివృద్ధికి ఎంతో సాయం చేశాడు. ఆ గురుత్వంతో వచ్చాను."

"వచ్చిందానికి మీకేమీ నష్టం లేదులెండి" ముకుందరావు నన్నగా నవ్వాడు.

"ఇక్కడ లాభ నష్టాల ప్రసక్తి లేదు. అయినా, ఆ పద్దుల గుంజాటన నాకంతగా లేదు లెండి!"

"అందు క్కారణం, బహుశా మీరెప్పుడు నష్టం పొందకపోవడమేనేమో!"

"నేనేమన్నా వ్యాపారం చేస్తున్నానా?"

"లాభ నష్టాలకు వ్యాపారం చేయనక్కర లేదు. ప్రతి కార్యానికి ఏదోరూపంలో ఉంటుంది. ఉదాహరణకు, నేను మీతో వచ్చానంటే, పొందబోయే ఆనందమే నాకు లాభం! అంతకన్నా....."

"ఒక్కొక్కప్పుడు ఆనందమూ అందక పోవచ్చు! అదేమన్నా విలువలేని వస్తువా? ఎంతో అపురూపమైన వస్తువే అది!"

"అప్పుడు నేను నష్టపోయాను. అంతే!"

"అల్లా నేను అనుకోను ఆనందం అనేది మనం సృష్టించుకోవాల్సిన వస్తువు అది ఎక్కడో, కార్లో బృందావన్ తోటలోకి వెళ్ళినంతమాత్రాన చిక్కే వస్తువుకాదు. అలా అంత సులభంగా లభించేదయితే

ందరూ అక్కడే మకాంచేసి ఉండేవాళ్ళ"
ఆమె అంది.

"అంటే మీ ఉద్దేశం?"

"బాగా చెబుతాను. మనిషి మనస్సులో ఆనందం సరస్సులో నీళ్ళ పూరినట్లుపూరాలి. నం వెదికి చిక్కించుకునే వస్తువుకాదు. నికి పరిసరాల ప్రాధాన్యం ఉండకపోవచ్చు. ప్పుడు నేను, మీరు చెప్పిన ఆనందం సమ్మైరావడంలేదు. నా ఇంట్లో దానికి భావం రాలేదు. రాదు కూడా!" అంటూ ంభీరమైన చూపులతో ఆమె, ఆనంద పును ముంచివేసింది. "నేను రావడం ్రతజ్ఞతాభావంతోనా, కుతూహలంతోనా! ంతే!"

"దానికే చిత్తం వచ్చిన పేరు పెట్టు న్నారేమో! నా విషయంలోమటుకూ దొర ని వస్తువు. ఎక్కడయినా అమ్మకానికి రికే వనయితే, నా కున్నదంతా పణం పెడ ను."

"మీ మాటలు వింటూంటే జాలి వేస్తు ంయి."

"జానేమో! కానీ ఇదంతా సత్యం!" ంటూ అతడు నిట్టూర్చాడు.

"మీరు అందుకోలేనిదీ, పొందలేనిదీ మీ లేదని విన్నాను. మరి మీ మాటలు..."

"ఇంతకుముందు చెప్పారే, ఆనందం అనే స్తువు మనస్సులో పుడుతుందని—నా ునస్సు నో ఎడారి అయిపోయిందేమో! ఆనందమనే ఒయాసిస్సు కానరావడంలేదు. ానికే నా వెదకులాట ! ఇప్పుడర్థం అయిందా శకుంతలాదేవీ! నేనెందుకు అరుణ్ నమ్మనంగానే గంగిరెద్దులా తలూపి, కారు కదలించానో?"

"సారీ! మిమ్మలను అనవసరంగా బాధ పెట్టాను."

"పోనీయండి! దాన్ని చిక్కించుకునే దారి ఏమైనా మీకు తెలిసివుంటే చెప్పండి!"

శకుంతల చిలిపిగా నవ్వి, తృషితంగా చూస్తూ, "తప్పకుండా! తనివితీరా పొంద గలరు" అంది.

"అయితే ధన్యుణ్ణి!" అంటూ సంతో షంతో ఉజ్జ్వలమైన ముఖంతో ఆమెను చూడసాగాడు ముకుందరావు.

కారు మాత్రం దుమ్ము లేపకండా విశాల మైన బెంగుళూరు రోడ్డుమీద అతి వేగంతో పోతోంది.

*　　*　　*

డ్రైవర్ తెచ్చిన ఉత్తరం పట్టుకుని ఆనందరావు అల్లాగే కూర్చుండిపోయాడు.

"—అత్యవసరంగా అరుణ్ తో వెళుతున్నాను. డబ్బు లేకపోతే ఏమీ జరగదని నీకూ తెలుసు డబ్బు తీసుకుపోతున్నా. తలమనిషి వ్యవహారం నీ పరిష్కారానికి విడుస్తున్నాను—"

అతడు, ఆ ఉత్తరంలోని వాక్యాలు ఎన్ని సార్లు చదువుకున్నాడో లెక్కలేదు.

చంద్రయ్య చేబ్రోలు పొగాకుచుట్ట దమ్ములు ఘట్టిగాలాగుతూ, చిరునవ్వులు నవ్వుకోసాగాడు. అతడు ఇలా కావడాన్నే మన స్సులో కోరుసోసాగాడు. ఎక్కడా దొరక రాదనే వేయి దేవుళ్లకు పేరు పేరునా నమ స్కారాలు చేయసాగాడు. బహుశా అతడి విన్నపాలు ఏ దేవుడయినా వింటాడో, ఏమో?

పొద్దు బాగా వాటారుతూండగా ఆనందం లోపలకువచ్చి, చంద్రయ్య వళ్లోకి రూపా యల బొత్తి విసరేస్తూ, "పూ వెళ్ళ! ఎల్లాగో వని సర్దుకో! రెండు మూడు వాళ్లలోవచ్చి చూస్తాను" అన్నాడు.

చంద్రయ్య డబ్బు లెక్క చూసుకుని "నాలుగొందలకు నాలుగు రోజులయింది. ఈ దఫా మరో నాలుగొందలకు నాలుగు నెల్లే కావచ్చు!" అనుకుని నవ్వుకున్నాడు.

ఆనందం లోపలకు వెళ్లేసరికి నో టెలిగ్రామ్ ఎదురుచూస్తోంది. అది చింపి చదువుకోకుండానే వీధిలోపడి సరాసరి టెలి గ్రాఫ్ ఆఫీసుకిపోయి, బారెడు పొడుగు టెలిగ్రామ్ ముకుందరావుకు పంపాడు.

మరునాటికల్లా నో కాయితాల బొత్తి నిండా రివెన్యూ స్టాంపులమీద సంతకాలతో ఆనందరావుకు చేరింది. అది చూసి ఆనంద రావు భారంగా నిట్టూర్చాడు.

నెలలకు నెలలు తిరుగుతున్నాయి. ముకుం దరావు మకాం మదరాసే అయ్యింది. ఇక్కడి ఆనందరావు ఫైల్లో ముకుందరావు రాసిన నోట్లు పెరుగుతున్నాయి. ఇదంతా కల్యాణి దాకా పోకుండా ఉండలేదు. ఆమె, ఆనం దాన్ని పిలిచి వ్యవహారం అంతమయ్యేందుకు ఇంక ఎంతసేపుందో తెలుసుకోవాలనుకుంది.

ఇంతలో ఆనందరావు, ముకుందరావు ఇంటికి వచ్చాడు. అతడిని చూస్తూనే కల్యాణి "అంతా అయిపోయింది!" అనుకుంది.

గంభీరంగా ఆమె మౌనం వహించింది.

అతి కష్టమ్మీద ఆనందరావు, "ఓ ముఖ్యమైన పని..." అంటూ ఆగాడు.

"మీ ఇద్దరకూ ముఖ్యమైన పనులు డబ్బుతోనే! ఎంత కావాలి?" అంది ఆమె.

"ఓ పదివేలు! ఎంత అయినా...."

"ఆ విషయం మీరు చెప్పబోవడం దుస్సా హసం అవుతుంది ఆనందరావుగారూ! డబ్బు పట్టుకెళ్లండి! ఆయనకు నో ఉత్తరం కూడా రాయండి. కల్యాణి దగ్గర, ఇంకా మరో పాతికవేలకు రొక్కం ఉందని" అంటూ గంభీరంగా లోపలకుపోయి, నో క్షణంలో తిరిగివచ్చి, చెక్కు అందించింది కల్యాణి.

ఆనందరావు ఫైలోంచి నో కాగితంతీసి కల్యాణికి అందిస్తూ, "ఉంచండి! నేను పరాయివాడిని, మీరు నా కిస్తున్నారు" అన్నాడు.

"దీనివల్ల పరిణామాలు....."

"నన్నడిగితే ముకుందరావూ సంతోషపడ తాడు పైగా!" అంటూ ఆనందరావు వెళ్ళి పోయాడు.

